# ప్రజాజ్యోతి ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
గురువారం | 15 | మే | 2025 | పేజీలు: 5




## సర్కారు భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు

కలెక్టర్ అభిలాష అభినవ్

2

## ప్రభుత్వ పథకాలను గడప గడపకు తీసుకెళ్లాలి



రాజ్యాంగమే మనకు రక్ష.... రాజ్యాంగ రక్షణకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలి :

పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తాం

స్థానిక ఎన్నికలలో సత్తా చాటాలి

సోషల్ మీడియా వేదికగా ప్రతి పక్షాల తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలి

ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్

మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి ల వెల్లడి

## శిక్షణ ద్వారా నైపుణ్యత అభ్యాసన సామర్థ్యం పెంపొందించుకోవాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

పట్టణంలోని డైట్ కళాశాల, బొక్కలగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల-2లలో ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులు పరిశీలన



**ఆదిలాబాద్ బ్యూరో మే 14, (ప్రజా జ్యోతి)** బుధవారం పట్టణం లోని డైట్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల బోధన సామ ర్థ్యాలు, భోధన నైపుణ్యాలు, విషయ పరిజ్ఞానం, జీవన నై పుణ్యాల పెంపు కొరకై 5 రోజు ల జిల్లా స్థాయి వృత్తంతర శిక్షణా లో భాగంగా డైట్ కళాశాలలో నిర్వహిస్తున్న శిక్షణలో బుధవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా సందర్శించి శిక్షణలో నేర్చుకున్న ఆరు మండలాల ఉపాధ్యాయులు వివిధ అంశాల పై శిక్షణలో నే ర్చుకుంటున్న అంశాల పై నేరు గా అడిగి తెలుసుకున్నారు. గుణాత్మక విద్య నైపుణ్యత శిక్షణా తరగతులు పరిశీలిం చిన అనంతరం కలెక్టర్ మా ట్లాడుతూ నిన్నటి నుండి 17 వ తేదీ వరకు 5 రోజులపాటు సాగే ఈ శిక్షణలో జిల్లా రిసోర్స్ పర్సన్ లు మండల రిసోర్స్ పర్సన్ లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఈ శిక్షణ ద్వారా విద్యార్థులకు మంచి విద్యను అందించడం జరుగు తుందని తెలిపారు.గుణాత్మక విద్య శిక్షణ ద్వారా విద్యార్థు లకు తరగతి గదుల్లో అభ్యా సన భయం పోగొట్టి మరింత ప్రతిభ, ఫలితాలు సాధించేలా విద్యార్థులను తయారు చేయా లని తెలిపారు.అన్ని మండలా ల 349 మంది ఉపాధ్యాయు లతో జరుగుతున్న ఉపాధ్యా య నైపుణ్యత శిక్షణ తరగతు లను కలెక్టర్ పరిశీలించి, పలు వురు ఉపాధ్యాయులను పాఠ శాలలో జరుగుతున్న బోధన అంశాల పై సవివరంగా ..మిగతా 2లో

## నాటు వైద్యం వద్దు.. ఆధునిక వైద్యమే ముద్దు

వైద్యుల సలహా మేరకే మందులను, వాడాలి

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

ఎలాంటి అస్వస్థత కైన వైద్యుల వద్ద చికిత్స ఉత్తమం

మూఢనమ్మకాలను, నాటు వైద్యాన్ని నమ్మ వద్దని సూచన

మారుమూల గ్రామాల ఆదివాసీల కై మెగా మెడికల్ క్యాంపు

ఆదివాసి యువత గంజాయి మత్తుకు దూరంగా ఉండాలి

గంజాయి అమ్మిన సేవించినా పండించిన నేరం

ఆదివాసి యువత కోసం అతి త్వరలో జాబ్ మేళా

దొంగ బాబాల మాటలు నమ్మకండి.. హెల్మెట్ ధరించి డ్రైవింగ్ చేయండి

పాట్నాపూర్ గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం



2



## శిక్షణ ద్వారా నైపుణ్యత అభ్యాసన సామర్థ్యం పెంపొందించుకోవాలి

మొదటి పేజీ తరువాయి...

ప్రశ్నిం చారు. ఉపాధ్యాయులు ఏ విధంగా పనిచేస్తే మరింత మె రుగైన విద్య అందించవచ్చున ని అడిగి తెలుసుకున్నారు. ఏజెన్సీ ప్రాంతాల విద్యార్థుల పై ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ వహించాలన్నారు.ప్రభు త్వం ప్రభుత్వ పాఠ శా లల్లో గత 3 సంవత్సరాల నుండి ఇంగ్లీష్ పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తు న్నదని, ప్రతీ ఒక్కరూ ఇంగ్లీష్ లో ప్రతీ సబ్జెక్టు పై ప్రావీణ్యం పొంది విద్యార్థులకు బోధన చేయాలని తెలిపారు.ఈ శిక్ష ణా లో గైర్హాజర్ అయిన వారికి తప్పనిసరిగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, మొదటి, రెం డవ విడతలుగా శిక్షణ ఇవ్వ డం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా భవిత సెంటర్, పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవా లని సూచించారు.ఆంగ్ల భాష, గణితం సబ్జక్ట్ పై విద్యార్థు లకు మక్కువ పెంచేలా చర్య లు తీసుకోవాలని, తరగతి గదుల్లో లెర్నింగ్ లెవెల్ పెం పొందించాలని ప్రత్యేక తరగ తులు తీసుకోవాలని తెలిపా రు. తెలుగు లాంటి లాంగ్వేజ్ పరీక్షల్లో విద్యార్థులు వెనుక పడకుండచూసుకోవాలన్నారు. పదవ తరగతి విద్యార్థులు సా ధించిన అత్యుత్తమ ఫలితాల ననుసరించిన పద్ధతులు 7,8,9 తరగతులలో అనుసరించాల ని పేర్కొన్నారు.అనంతరం బొక్కలగుడ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల -2 ను సంద ర్శించి రిసోర్స్ పర్సన్, ఉపా ద్యాయులు మొబైల్ షాప్ లో సెల్ ఫోన్లు ఎలా కొనాలి అన్న దానిపై స్క్రిప్ట్ ద్వారా ప్రదర్శిం చిన తీరును కలెక్టర్ తిలకించి అభినందించారు.ఈ కార్య క్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి శ్రీనివాస్, ఏఎం ఓ శ్రీకాంత్,సుజిత్ ఖాన్, అజయ్, ప్రోగ్రాం అధికారులు, తదితరు లు పాల్గొన్నారు.

## సర్కారు భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు

### కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే14 ,( ప్రజాజ్యోతి ). జిల్లాలో ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఇటీవల జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో సర్కారు భూములు ఆక్రమణకు గురవుతున్న విషయాలు గుర్తించామని, వాటిని రెవెన్యూ అధికారులు వెంటనే స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ అధికారులకు సర్కారు భూములపై ఎటువంటి ఆక్రమణను అయినా కఠినంగా అణచివేయాలని సూచించడం జరిగిందని కలెక్టర్ వెల్లడించారు. ఇప్పటికే పలు మండలాల్లో రెవెన్యూ శాఖ సర్వేలు చేపట్టి, చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని, ఇకపై అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.

# ప్రభుత్వ పథకాలను గడప గడపకు తీసుకెళ్లాలి

**ఖానాపూర్ మే 14 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడప గడపకు తీసుకువెళ్లాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాల చారి పేర్కొన్నారు. బుధవారం ఖానాపూర్ మండల కేంద్రంలోని జేకే ఫంక్షన్ హాలులో నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మాజీ మంత్రి ఖానాపూర్ ఎమ్మెల్యే మాట్లాడుతూ. దేశానికి స్వాతంత్రం తేవడంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కూడా కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న కేసీఆర్ కుటుంబం సిరిసంపదలు గల రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందన్నారు.దేశంలో బీజేపీ పార్టీ కుల,మత,ప్రాంత వైశ్యమ్యాలను సృష్టిస్తోందన్నారు. రాజ్యాంగాన్ని మార్చడానికి బిజెపి కుట్ర పన్నుతుం దన్నారు.నాడు తెలంగాణ రాష్ట్రంలో ఇంద్రవెల్లి గడ్డపై దళిత గిరిజన దండోరా సభను నిర్వహించి, అధికారంలో వచ్చామని తెలిపారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లో తీసుకెళ్లాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు పార్టీ ఉంటుందన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరేలా, కార్యకర్తలంతా సైనికుల్లా క్షేత్రస్థాయిలో పని చేయాలన్నారు. కష్టపడి పనిచేసిన వారికే నామినేట్ పదవులు దక్కుతాయని అన్నారు.పైరవీలకు ఇక్కడ తావు లేదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై బీజేపీ బీఆర్ఎస్ చేస్తున్న తప్పుడు ప్రచారాలను సోషల్ మీడియా వేదికగా తిప్పి కొట్టాలని పిలుపుని చ్చారు.భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్నీ కాపాడే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని పేర్కొన్నారు.గ్రామ గ్రామాన జై బాపు...జై భీం... జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించాలనీ అన్నారు.ప్రతి కార్యకర్త కట్టర్ కాంగ్రెస్ వాదులుగా తయారవ్వాలన్నారు.బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు రాష్ట్ర పరిశీలకులుగా తహర్బిన్ హందన్ మాజీకేంద్ర మంత్రి వేణుగోపాల్ చారి ఖానాపూర్ నియోజక వర్గంలోనీ అన్ని మండల అధ్యక్షులు, పట్టణ అధ్య క్షులు, బ్లాక్ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, నియోజకవర్గం స్థాయి అనుబంధ సంఘాల అధ్యక్షు లు, కార్యవర్గం, మార్కెట్ కమిటీ చైర్మన్ లు డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపిటి సిలు, అర్బన్ బ్యాంక్ చైర్మన్లు, డైరెక్టర్లు, పీసీసీ, ఎన్ ఎస్యూఐ, యూత్ కాంగ్రెస్ ,మెంబర్లు, జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ లు, గ్రామస్థాయి నుండి నియోజకవర్గం స్థాయి ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# నాటు వైద్యం వద్దు.. ఆధునిక వైద్యమే ముద్దు

## వైద్యుల సలహా మేరకే మందులను, వాడాలి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్



**బోథ్, మే 14 (ప్రజా జ్యోతి)** బోథ్ మండలంలోని పట్నాపూర్ గ్రామంలో బుధవారం బోథ్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్మల్ స్వప్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ హాజరై ప్రారంభించారు. మొదటగా జిల్లా ఎస్పీకి గ్రామస్తులు తమ సాంప్రదాయ వాయిద్యాలైన డప్పు డోలులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ వైద్య శిబిరం నందు జనరల్ మెడిసిన్, యూరాలజీ, గైనకాలజీ, న్యూరాలజీ, పీడియాట్రిషన్, ఆర్థోపెడిక్ లలో నిష్ణాతులైన వైద్య బృందం వారముల ఆదివాసి గ్రామంలో వైద్య సేవలను అందించడం చాలా గొప్ప విషయం అని పేర్కొన్నారు. అలాగే ఆదివాసీలు వైద్యులను సంప్రదించిన తర్వాతనే మందులను, టాబ్లెట్లను, గోలీలను వాడాలని సూచించారు. అనవసరంగా జ్వరం టాబ్లెట్లు, నొప్పి టాబ్లెట్లను వాడటం వల్ల కిడ్నీ సమస్యలు, నరాలకు సంబంధించిన సమస్యలు సంభవిస్తాయని తెలిపారు. ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో ప్రజలందరూ వైద్య చికిత్సలను పొంది ఉచితంగా మందులను మాత్రమే వాడాలన్నారు. అనవసరంగా చిన్న సమస్యలకే మందులను వాడి లేని సమస్యలను కొనితెచ్చుకోకూడదు అని హితవు పలికారు. అదేవిధంగా గ్రామాలలో ఎలాంటి వైద్య సహకారం వచ్చిన ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులను సంప్రదించాలని బాబాలను, మూఢనమ్మకాలను, నాటు వైద్యం మందులను వాడడం శ్రేయస్కరం కాదని సూచించారు. ముఖ్యంగా ఆదివాసీలు గంజాయి కి దూరంగా ఉండాలని, గంజాయిని పండించడం వాడటం వ్యాపారం చేయడం వల్ల సమాజం నష్టపోతుందని అదేవిధంగా దానికి బానిస ఆయన కుటుంబాలు రోడ్డున పడతాయని తెలియజేశారు. ముఖ్యంగా యువత రోడ్డు ప్రమాదాలు జరగకుండా సరైన వయస్సు వచ్చిన తర్వాతనే లైసెన్స్ తీసుకొని వాహనాలను నడపాలని మైనర్ డ్రైవింగ్ చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలు కారణమై ప్రాణనష్టం సంభవిస్తుందని తెలిపారు. వాహనం నడిపే సమయంలో రోడ్డు నియమాలను సక్రమంగా పాటిస్తూ హెల్మెట్ ధరించాలని సూచించారు. యువత సైబర్ క్రైమ్ బారిన పడకుండా ఉండాలని, ప్రస్తుత సైబర్ నేరగాళ్లు వినియోగిస్తున్న నూతన పద్ధతులపై ప్రజలకు యువతకు వివరించారు. సైబర్ క్రైమ్ ప్రస్తుతం ఆన్లైన్ నందు జరుగుతున్న మోసాలు ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, స్టాక్ మార్కెట్ ఫ్రెండ్, సోషల్ మీడియా ఫ్రాడ్ ఇలాంటివి జరుగుతున్న సందర్భంలో అవగాహన ప్రతి ఒక్కరికి ఉండాలని తెలియజేశారు. అదేవిధంగా డయల్ 100 ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఎలాంటి అత్యవసర సమయంలోనైనా డయల్ 100 ను సంప్రదించాలని జిల్లా పోలీసు యంత్రాంగం నిమిషాల వ్యవధిలో సంఘటన స్థలాలకు చేరుకొని సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తుందని తెలిపారు. త్వరలోనే జిల్లా పోలీసు యంత్రాంగం తరపున జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కేటాయించిన ప్రదేశాలలో విధులను నిర్వర్తించాలని సూచించారు. అదేవిధంగా మైనర్ డ్రైవింగ్ చేయకుండా ఉండాలని సరైన వయస్సు వచ్చిన తర్వాత వారికి త్వరలోనే లైసెన్స్ మేళాను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని అర్హత ఉన్న వారు ప్రభుత్వ విధివిధానాల ప్రకారం లైసెన్సులను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, బోథ్ సీఐ ఏ. వెంకటేశ్వర్ రావు, ఎస్సై ఎల్ ప్రవీణ్, అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ రవీంద్ర ప్రసాద్, ఏ జి పి పంద్రం శంకర్, డాక్టర్లు శశికాంత్, స్వప్న, మల్లేష్, సచిన్ బాబు, ధ్రువన్ కుమార్, రాహుల్, దినేష్, బోథ్ పీహెచ్సీ వైద్య సిబ్బంది, బోథ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే14 , ( ప్రజాజ్యోతి ).** జిల్లాలోని ప్రభుత్వ మైనారిటీ వసతి గృహ విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్లో మైనారిటీ విద్యాసంస్థలలో ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్లను అధికారులతో కలిసి ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 2025%-%26 విద్యా సంవత్సరానికి గాను మైనారిటీ వసతి గృహాల్లో 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. 6, 7, 8వ తరగతుల్లో పరిమిత సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మైనారిటీ వసతి గృహాల్లో అవసరమైన వసతులు, నాణ్యమైన బోధన, రుచికరమైన ఆహారం లభించనున్నాయని, విద్యా సంవత్సరానికి అవసరమయ్యే పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమం జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మోహన్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.



## విద్యలో తెలంగాణ

# ఆదర్శం కావాలి

### రాష్ట్ర పరిశీలకులు కృష్ణ

**నిర్మల్ జిల్లా ప్రతినిధి , మే14 (ప్రజాజ్యోతి).**నాణ్యమైన విద్య అందించడంలో తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలవాలని శిక్షణ తరగతుల రాష్ట్ర పరిశీలకులు కృష్ణ అన్నారు నిర్మల్ జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న గణిత ఉపాధ్యాయుల ఐదు రోజుల శిక్షణా తరగతులను రెండవరోజు బుధవారం ఆయన సందర్శించారు. శిక్షణ జరుగుతున్న తీరును ఉపాధ్యాయుల హాజరు ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా శిక్షణ పొందు తున్న ఉపాధ్యాయులతో ఆయన మాట్లాడుతూ విద్యావ్యవస్థలో తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వము ఎస్ సి ఈ ఆర్ టి ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటున్నట్లుగా వివరించారు. పేద మధ్యతరగతి విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించడానికి ఈ శిక్షణ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు .మారుతున్న పోటీ ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థుల అభ్యసన జరగాల్సిన అవసరం ఉందని వివరించారు. ఉపాధ్యాయులు అంకితభావంతో అందుబాటులో ఉన్న వనరులన్నింటిని ఉపయోగించుకునే ఉపయోగమే నైపుణ్యాలను మెరుగుపర చుకోవాల్సిన అవసరం ఉందన్నారు .ఇప్పటికే ప్రతి పాఠశాలలో ఐ ఎ ఫ్ బి ప్యానెల్స్ దీనితోపాటు జియో జీబ్రా, ఐ సి టి తదితర అధునాతన వనరులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. అపారమైన అనుభవం ఉన్న ఉపాధ్యాయులు తమ అనుభవాలను పంచుకొని గణిత బోధనలో మెళుకువలను తెలియజేయాలన్నారు వివిధ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల ఉండడంతో వారి స్థాయికి దిగి విద్యను అందించాల్సిన ఆవశ్యకత ఉందని వివరించారు. క్రమం తప్పకుండా మూల్యాంకనాన్ని నిర్వహిస్తూ అభ్యసన లోపాలను గుర్తించి అధిగమించాల్సిన అవసరం ఉపాధ్యాయుల పైన ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు నాగుల రవి చట్ల శ్రీనివాస్ నాంపల్లి వర్మ రుద్రోజు రవి కోర్సు డైరెక్టర్ నర్సయ్య కోర్స్ ఇన్చార్జి జనార్ధన్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## డా..విశారదన్ మహారాజ్ లక్ష కిలోమీటర్ల

# మా భూమి రథయాత్ర

### బజార్ హత్నూర్ మండల కేంద్రంలో పి.హెచ్.సి సందర్శన



**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి మే 14** బజార్ హత్నూర్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించరుఆరోగ్య తెలంగాణయే మా భూమి రథయాత్ర లక్ష్యం ) బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహారాజ్ఆరోగ్య తెలంగాణయే లక్ష కిలోమీటర్ల మాభూమి రథయాత్ర లక్ష్యమని అందుకనే ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వ పాఠశాలలో కాలేజీల హాస్టల్ల నిర్వహణ తీరు ను పరిశీలిస్తున్నట్టుగా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహారాజ్ అన్నారు. బుధవారం బజారత్నం మండల కేంద్రానికి చేరుకున్న లక్ష కిలోమీటర్ల మాభూమి రథయాత్ర సందర్భంగా మాట్లాడారు. అణగారిన వర్గాల సమస్యల పరిష్కారం కై లక్ష కిలో మీటర్ల మా భూమి రథయాత్ర చేపట్టినట్లుగా బీసీ 10 శాతం లేని రెడ్డి రావులు తెలంగాణాలో అధికారాన్ని శాసిస్తున్నారని ఆరోపించారు. అందుకే బీసీ ఎస్సి ఎస్టీలకు అధికారం సాధించేందుకు మా భూమి రథయాత్ర చేపట్టినట్లుగా పేర్కొన్నారు. ప్రజా సమస్యలను తెలుస్కుని కలెక్టర్, ముఖ్యమంత్రి తో పరిష్కరింప జేసేందుకు 12వేల గ్రామల్లో వినతి పత్రాలు స్వీకరించడమే కాకుండా స్వయంగా ప్రజల భాదలు తెలుసుకుంటున్నట్లుగా తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా బీసీ ఎస్సి ఎస్టిలు దయనీయ పరిస్థితుల్లో బ్రతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూమిలేదు ఇండ్లు లేవు విద్య వైద్యం ఉపాధి అసలే లేదని అన్నారు. బీసీ ఎస్సి ఎస్టిలకు అధికారంతో పాటు సమస్త హక్కులు సాధించేందుకు ఈ ప్రజాయాత్ర మా భూమి రథయాత్ర చేపట్టినట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా బజారత్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడి నీటి సమస్య నెలకొని ఉండగా పంచాయతీ అధికారులతో మాట్లాడి పరిష్కరింపజేశారు. కార్యక్రమంలో బీసీ ఎస్సి ఎస్టి జే ఏ సి రాష్ట్ర నాయకులు అన్నెల లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్, బజార్హత్నూర్ మండల అధ్యక్షులు సర్కిల్ నరేష్, ఒడ్డేపల్లి గంగయ్య, సోనాల అధ్యక్షులు కొండపాక గణేష్, ఇచ్చోడ మండల నాయకులు చిన్న లక్ష్మణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అటవీ ప్రాంతాలలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలి

### కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి , మే14 , ( ప్రజాజ్యోతి).** నిర్మల్ జిల్లాలో ఆర్ఎఫ్ఆర్ (రైట్ఫుల్ ఫారెస్ట్ రూల్స్) అమలుపై జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో అటవీ, విద్యుత్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీ ప్రాంతాలలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయము తో పనిచేయాలని ఆదేశించారు. మారుమూల అటవీ, గిరిజన ప్రాంతాలలో రహదారులు, బ్రిడ్జిలు, విద్యుత్ తదితర అభివృద్ధి పనులు చేపట్టేందుకు సంబంధిత అధికారులు అటవీశాఖకు సరైన విధంగా ప్రపోజల్స్ సిద్ధం చేసి పంపించాలని సూచించారు. అభివృద్ధి పనులు చేపట్టాల్సిన ప్రతి శాఖ తమ ప్రపోజల్స్ను అటవీశాఖతో సమన్వయం చేసుకుని ముందుగా ఆమోదం పొందాలన్నారు. చేపట్టనున్న అభివృద్ధి ప్రాజెక్టులను త్వరితగతిన అమలు చేసేందుకు కార్యాచరణ రూపొందించుకోవాలని ఆదేశించారు. శాఖల మధ్య సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలు త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. అటవీశాఖ అవసరమైన మార్గదర్శకాలను సంబంధిత శాఖలకు త్వరితగతిన పంపించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్లకు సముచిత స్థానం లభిస్తుంది

### పరిశీలకులు అవేజు చంద్రశేఖర్గౌడ్

### ఖానాపూర్ లో నియోజకవర్గ కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం



**ఖానాపూర్ మే 14 (ప్రజా జ్యోతి)**పార్టీలో సీనియర్లకు సమచిత స్థానం లభిస్తుందని పార్టీ పరీక్షలకు చంద్రశేఖర్ గౌడ్ అవేజ్ లు అన్నారు స్వాతంత్రంతో పాటు తెలంగాణ రాష్ట్ర సాధన వరకు కాంగ్రెస్ పార్టీ అధినేతల త్యాగం ఉందని అన్నారు ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అధ్యక్షతన, డీసీసీ అధ్యక్షులు కూచడి శ్రీహరి రావు కేంద్ర మాజీ మంత్రివర్యులు సముద్రాల వేణుగోపాల చారి ముఖ్య అతిథులు నిర్మల్ జిల్లాకు రాష్ట్ర కాంగ్రెస్ పరిశీలకులుగా నియమితులైన చంద్రశేఖర్ గౌడ్, ఎండి.అవేజ్ , ఆదిలాబాద్ జిల్లాకు రాష్ట్ర పరిశీలకులుగా తహర్బిన్ హందన్ హాజరయ్యారు ఖానాపూర్ నియోజకవర్గం లోని మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, నియోజకవర్గం స్థాయి అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యవర్గం, మార్కెట్ కమిటీ చైర్మన్ లు డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపిటిసిలు, అర్బన్ బ్యాంక్ చైర్మన్లు, డైరెక్టర్లు, పీసీసీ, ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్ ,మెంబర్లు, జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ లు, గ్రామస్థాయి నుండి నియోజకవర్గం స్థాయి ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# రోడ్డుపై బైటాయించి రైతుల ఆందోళన

### తరుగు లేకుండా వడ్లు కొనుగోలు చేయాలని డిమాండ్

### రైతులతో వాగ్వాదానికి వడ్ల కొనుగోలు సెంటర్ నిర్వాహకుడు

**ప్రజాజ్యోతి మే 14 (చెన్నూరు)** తరుగు లేకుండా వడ్లు కొనుగోలు చేయాలని కిష్టంపేట గ్రామ రైతులు బుధవారం రోజున ప్రధాన రహదారిపై బైటాయించి, ఆందోళన చేపట్టారు. తరుగు పేరుతో మూడు నుండి ఐదు కిలోల వడ్లు అదనంగా తూకం వేస్తూ వడ్ల కొనుగోలు సెంటర్ల నిర్వాహకులు తమను దోచుకుంటున్నారని, ఆరుగాలం కష్టపడి పండించిన పంటను వడ్ల కొనుగోలు సెంటర్లలోనే దోచుకుంటున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అడపాదడపా దొడ్డు వడ్లు కొనుగోలు చేసినప్పటికీ సన్న వడ్లు కొనుగోలు చేసేందుకు ఒక్కో క్వింటాకు అదనంగా 15కిలోల వడ్లు తూకం వేస్తేనే వడ్లు కొనుగోలు చేస్తామంటూ సెంటర్ల నిర్వాహకులు కరాఖండిగా చెప్పూ, సన్నవడ్లు కొనుగోలులో జాప్యం వహిస్తున్నారని, కొనుగోలు సెంటర్లకు వడ్లు తీసుకువచ్చి నెల రోజులు గడుస్తున్నా తమను పట్టించుకోవడం లేదని, అకాల వర్షాల కారణంగా వడ్లు తడిసి భారీగా నష్టపోయే ప్రమాదం ఉన్నదని, ఇప్పటికైనా తమ ఆవేదనను అర్థం చేసుకొని ఎమ్మెల్యే వివేక్, అధికార యంత్రాంగం స్పందించి సత్వరమే ఎలాంటి తరుగు లేకుండా వడ్లు కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలని రైతులు కోరారు.

**రైతులతో సెంటర్ నిర్వాహకుడి వాగ్వాదం**

తరుగు లేకుండా వడ్లు కొనుగోలు చేయాలంటూ రైతులు చేపట్టిన



ఆందోళనతో కిష్టంపేట గ్రామ పాక్స్ సెంటరు నిర్వాహకుడు వాగ్వాదానికి దిగగా, స్థానికంగా విమర్శలకు తావిచ్చింది. అధికారులు మిలర్ల ఆదేశానుసారమే అదనంగా తూకం వేస్తున్నామని రైతుల పట్ల దురుసుగా ప్రవర్తించడంతో స్థానికంగా దుమారం లేపింది. తరుగు పేరుతో అధికారులే మిలర్లతో కుమ్మకై వడ్ల కొనుగోలు సెంటర్ల ద్వారా రైతులను దోచుకునేందుకు భారీ ప్రణాళిక రచించారా అంటూ రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఓ పక్క రైతే రాజని చెప్తూనే ఇలా తమ రెక్కల కష్టాన్ని దోచుకోవడం సబబు కాదని, ఇప్పటికైనా అధికారులు తమ గోస ఆలకించి, కోతలు విధిస్తున్న వడ్ల కొనుగోలు సెంటర్ల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.



## తాగునీటి సమస్య లేకుండా చూడాలి

### -గ్రామాలలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

### -ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని త్వరత గతిన పూర్తి చేయాలి

### -మిషన్ భగీరథ నీరు నిరంతరం సరఫరా చేయాలి

### -బోథ్, ఎంపీడీవో ఎల్ రమేష్

**బోథ్, మే 14 (ప్రజా జ్యోతి)** బోథ్ మండలంలోని నారాయణపూర్ అందూర్ బిర్లాగొంది గ్రామాలలో త్రాగునీటి సరఫరా ను బుధవారం ఎంపీడీవో ఎల్ రమేష్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రమం తప్పకుండా మిషన్ భగీరథ నీరు అందించాలని సూచించారు. ముఖ్యంగా నీటి ఎద్దడి నివారణకు పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టాలని స్థానిక అధికారులను ఆదేశించారు. తదనంతరం కుచలాపూర్ గ్రామంలో చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఇండ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. నాలుగు అంచలలో ప్రభుత్వం ఆర్థిక సహాయం విడుదల చేస్తున్నందున దశల వారిగా నిర్మాణం పూర్తి చేయుటకు ప్రణాళిక వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

## మోహధ్దలో రైతులకు అవగాహన సదస్సు

### మొహాదా గ్రామ రైతులకు అవగాహన. సూచనలు ఇస్తున్న ఏ ఈ ఓ కృష్ణ పాల్



**బజార్ హత్నూర్ ప్రజాజ్యోతి మే 14** బజార్ హత్నూర్ మండలంలోని కాండ్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల మోహద గ్రామంలో రైతులకు బుద వారం రోజు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఓ క్రిష్ణపాల్ మాట్లాడుతూ విత్తనాల ఎంపికలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు రైతులకు తెలియజేశారు కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన పార్మర్ రిజిస్ట్రేషన్ పట్ట పాస్ బుక్ కలిగిన ప్రతిరైతుచేసుకోవల్సిందన్నారు.గంజాయిలాంటి మత్తు నిషేధిత పంటలని సాగు చేయకుండ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మొహాదా గ్రామ పటెల్బిక్కు,రైతులు,క్రిష్ణ,శంభుకోడప మనోహర్,కుంరం క్రిష్ణ,పాండు, పంద్రం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి మే 14** బజార్ హత్నూర్ మండల కేంద్రంలో ఏఐటీయూసీ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర పిలుపు మేరకు మే 20న దేశవ్యాప్త సమ్మెలో నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు కీర్తి రమణ.మండల కార్యదర్శి రవీందర్ పిలుపునిచ్చారు. వారు మాట్లాడుతూ. కార్మికులకు పూర్తిగా వ్యతిరేకంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్స్ తక్షణమే రద్దు చేయాలని ప్రజా వ్యతిరేక విధానాలను వీడనాడాలని డిమాండ్ చేస్తూ వాటిని రద్దు చేయాలి కార్మిక సంఘం నాయకులతో వెల్ఫేర్ బోర్డ్ అడ్వైజర్ కమిటీని నియమించాలి బోర్డు నిధులు దుబారా కాకుండా కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలి ప్రమాద మరణానికి 10 లక్షల రూపాయలు సహజ మరణానికి ఐదు లక్షల రూపాయలు దహన సంస్కారాల ఖర్చు. ప్రసూతి వివాహ కానుకలకు. అంగ వైకల్యానికి లక్ష రూపాయలకు పెంచాలి కనీస పెన్షన్ తొమ్మిది వేల రూపాయలు ఇవ్వాలి చట్టంలో స్కాలర్షిప్లు గృహ వసతి అడ్డాలలో మౌలిక సౌకర్యాలతో సెల్డర్లు నిర్మించాలి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం లాంటి పథకాలు అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమైనాయి కావున అన్ని రకాల భవనం మరియు ఇతర నిర్మాణ కార్మికులంతా మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో.కార్మికులు రాజు రమేష్ శివన్న మోహన్ ప్రేమదాస్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామంలో బోర్ల ఏర్పాటు హర్షనీయం

**ప్రజాజ్యోతి మే 14(చెన్నూరు)** చెన్నూర్ మండలం సోమన్ పల్లి గ్రామంలో బుధవారం రోజున మూడు బోర్లు ఏర్పాటు చేయగా సోమన్ పల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసారు. గత ప్రభుత్వ హయాంలో మిషన్ భగీరథ నీరు తమ గ్రామానికి అందని ద్రాక్షే కాగా, గ్రామంలో త్రాగునీటి కష్టాలు ఎక్కువయ్యాయని, త్రాగునీరు లేక ఇబ్బందులు పడుతున్న తాము విషయాన్ని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకుపోగా, సానుకూలంగా స్పందించి ఆయన వెంటనే తమ గ్రామంలో బోర్ల ఏర్పాటుకు కృషి చేసారని, ఎన్నో ఏళ్లుగా త్రాగునీటి కోసం కష్టాలు పడుతున్న తమ గోస చూసి, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి త్రాగునీటి కష్టాలు తీర్చారని గ్రామస్తులతో కలిసి మండల యువజన అధ్యక్షుడు సొదారి రాజబాపు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తుమ్మల రఘునాథ్ రెడ్డి ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి కృతజ్ఞతలు తెలిపారు.



# భూభారతి సదస్సుల్లో స్వీకరించిన భూ సమస్యలు పరిష్కరించాలి

### ఈనెల 16న కుంటాలలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పర్యటన

### కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే14 ,( ప్రజాజ్యోతి ).** భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూభారతి గ్రామ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల్ని వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కుంటాల తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కుంటాల మండలాన్ని భూభారతి రెవెన్యూ సదస్సులకు పైలట్ మండలంగా ప్రభుత్వం ఎంపిక చేసినట్టు తెలిపారు. ఈ నెల 16న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుంటాల మండలంలో జరగనున్న భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొననున్నట్టు కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు మండలంలోని అన్ని గ్రామాల్లో జరిగిన సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తులు, ఆన్‌లైన్ ప్రక్రియ, సమస్యల పరిష్కారానికి చేపట్టిన చర్యలపై కలెక్టర్ అధికారులు నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలు దరఖాస్తు చేసిన సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టాలని, నూతన భూభారతి చట్టం మేరకు సమస్యలు తక్షణమే పరిష్కరించాల్సిందిగా సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, బైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, తహసీల్దార్లు కమల్ సింగ్, శ్రీకాంత్, ప్రవీణ్ కుమార్, ఎజాజ్ అహ్మద్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## రాష్ట్ర రెవెన్యూ మంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే14 ,( ప్రజాజ్యోతి ).** ఈనెల 16న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా పర్యటన నేపథ్యంలో కుంటాల మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్‌లో ఏర్పాట్లను బుధవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల, అదనపు ఎస్పీ అవినాష్ కుమార్‌లతో కలిసి పరిశీలించారు. మంత్రి పర్యటన సజావుగా సాగేందుకు అవసరమైన ఏర్పాట్లను అధికారులతో సమీక్షించి, తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

## అత్యాచార కేసులో శిక్ష

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే14 ,( ప్రజాజ్యోతి ).** మహిళలపై అత్యాచార యత్నం చేసిన నిందుతనికి జిల్లా సెషన్ కోర్టు న్యాయమూర్తి పదిసంవత్సరాల రాలు జైలు శిక్ష విధిస్తూ బుధవారం తీర్పు నిచ్చారు .నిర్మ ల్ లైజన్ అధికారి అందించిన సమాచారం ప్రకారం 20-07-2022 స్థానిక విద్యుత్ కార్యాలయ ఆవరణలో చెత్త ఏరుకోవడానికి వచ్చిన మహిళా పై నిందుతుడు సోన్న అడేళ్ళు బుధవర్పేట్ లో నివసించే వ్యక్తి ఎవరు లేనిది చూసుకొని ఆమెను బలవంతంగా అత్యాచార యత్నం చేసాడు. దీంతో బాధితురాలు అదే రోజు స్థానిక నిర్మల్ టౌన్ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయగా అప్పటి ఇన్ స్పెక్టర్ కేసు నమోదు చేసినారు. సంబంధిత కేసు లో నిర్మల్ పోలీసులు అన్ని సాక్ష్యాలను సకాలంలో కోర్టు లో ప్రవేశ పెట్టిన తరువాత ధజిల్లా సెషన్స్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి పరిశీలించి నిందితుడికి పది సంవత్సరాలు జైలు శిక్ష మరియు 1500 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పును ఇచ్చారు .ఈ కేసులో సాక్షులను సకాలంలో ప్రవేశ పెట్టి నిందితుడిని శిక్ష పడేలా ,బాధితురాలికి న్యాయం జరిగేలా కృషి చేసిన ఇన్ స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ ని, కోర్టు పిసి అనిల్, లైజన్ ఆఫీసర్ ప్రభాకర్, డల్లు సింగ్ లను జిల్లా ఎస్పీ డా .జి.జానకి షర్మిల అభినందించినారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన గజానంద్ నాయక్

**నార్నూర్ మే 14(ప్రజా జ్యోతి)** మండల కేంద్రానికి చెందిన బాబా మరియు బబ్లుల మాతృమూర్తి, షాదుల్లా అక్క మృతి చెందడంతో విషయం తెలుకొని లిసర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.వారి వెంట మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ దాదే అలీ,షాదుల్లా మన్సూర్ ఖాన్, మహమ్మద్ ఖురేషి, హ్యూమన్ రైట్స్ ప్రెసిడెంట్ సుల్తాన్ ఖాన్, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ ఫెరోజ్ ఖాన్, నిజాం, ముసబీర్, జకీర్, బబ్లు తదితరులున్నారు.

## పెళ్లికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన శ్రీహరి రావు

**లక్ష్మణ చాంద, మే 14 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలో బుధవారం రోజున కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అట్ల చిన్న రాంరెడ్డి కుమార్తె వివాహం సందర్భంగా నిర్మల్ కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు హాజరై వారి కుటుంబంలో వధూవరులను ఆశీర్వ దించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు అట్ల రామ రెడ్డి, బిట్లింగ్ నారాయణ, మాజీ జెడ్పిటిసి ఓస రాజేశ్వర్, కాంగ్రెస్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటల శ్రీనివాస్, సమ్మెట రవి ఉన్నారు.

## ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను పరిశీలించిన ప్రత్యేక అధికారి

**లక్ష్మణ చాంద, మే 14 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ ఆవరణలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ ను బుధవారం రోజున మండల ప్రత్యేక అధికారి జాదవ్ అంబాజీ డి టి డబ్ల్యూ ఓ పరిశీలించారు. దానితో పాటు లక్ష్మణ చాంద గ్రామపంచాయతీ నర్సరీని పరిశీలించి సంతృప్తిని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాథోడ్ రాదా, ఎంపీ ఓ అమీర్ ఖాన్, పంచాయతీ సెక్రెటరీ రాకేష్ ఉన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన డి.ఎస్.పి మోహన్

**లక్ష్మణ చాంద, మే 14 (ప్రజా జ్యోతి)** మండలం లోని లక్ష్మణ చాంద పోలీస్ స్టేషన్లో గత 1998-99 సంవత్సరంలో ఎస్సైగా విధులు నిర్వహించి ప్రస్తుతం కరీంనగర్ లోని ట్రైనింగ్ సెంటర్లో డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్నారు. గ్రామస్తుల పరిచయంతో బుధవారం రోజున స్థానిక రాధాకృష్ణ ఫంక్షన్ హాల్ లో జరిగిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు అట్ల చిన్న రాంరెడ్డి కుమార్తె పెళ్లి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం రాజకీయ నాయకులు గ్రామస్తులతో మమేకమై పాత జ్ఞాపకాలను పంచుకున్నారు. ఆయన లక్ష్మణ చాంద లో ఎస్సైగా విధులు నిర్వహించిన సమయంలో గ్రామస్తులతో, రాజకీయ నాయకులతో స్నేహ భావంగా ఉండేవారు. విధులను పగడ్బందీగా నిర్వహించి గ్రామంలో పోలీస్ డిపార్ట్ మెంటు లో మంచి పేరు తెచ్చుకున్నారు. గత 30 సంవత్సరాల తర్వాత డిఎస్పి హెూదాలో లక్ష్మణచాంద లో జరిగిన పెళ్లికి రావడం సంతోషంగా ఉందన్నారు. అందరూ మోహన్ సార్ ని పలకరించి పాత జ్ఞాపకాలను పంచు కొని ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు అట్ల రాంరెడ్డి, సుర కంటి ముత్యం రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఓస రాజేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ ఓస రాజు, మాజీ కో ఆప్షన్ సభ్యుడు సిరాజుద్దీన్, సత్తయ్య, బికునూరు రాజు, ఆడెపు పోశెట్టి తదితరులు ఉన్నారు.

## నేడు శ్రీ రేణుకా మాత ఎల్లమ్మ ఆలయ 15వ వార్షికోత్సవ మహోత్సవం

### శ్రీశ్రీశ్రీ జమదగ్ని మహర్షి రేణుక మాత కళ్యాణ మహోత్సవం



**ఆదిలాబాద్ బ్యూరో మే 14, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ పట్టణ కేంద్రంలోని రేణుక నగర్ కాలనీలో స్వస్థ శ్రీ విశ్వ వాసు నామ సంవత్సరం వైశాఖ మాస బహుళ తీదియ గురువారం 12 .02 నిమిషా ల కు జేష్ట నక్షత్ర యుక్త కర్కట ల గ్న సుముహూర్తానా అదిలా బాద్ పట్టణంలో నీ రేణుక నగర్ కాలనీలో ఉన్న శ్రీ రేణుక మాత ఎల్లమ్మ దేవాలయంలో శ్రీశ్రీశ్రీ జమదగ్ని మహర్షి రేణుకా మాత ఎల్లమ్మ కళ్యాణ మహెూ త్సవాన్ని ఈ కార్యక్రమము ఆదిలాబాద్ గీతా కార్మికుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహి స్తున్నట్టు ఆలయ అర్చకులు పంతులు నెమలికొండ బాలు శర్మ తెలిపారు. ఈ కళ్యాణ మహెూత్సవంలో ముందుగా విగ్నేశ్వర పూజ. పుణ్యాహ వా చనం. రక్షాబంధనం. రిత్విక వందనం. పంచగవ్య ప్రశానం. అష్ట కలశ స్థాపనం. అమ్మవా రికి అభిషేకం. అమ్మవారి శాం తి కళ్యాణము. హారతి. మంత్ర పుష్పం. తీర్థ ప్రసాదం. అన్నదా న కార్యక్రమము. జరుపబడు తుందని. అమ్మవారి కళ్యాణ మునకు భక్తులందరూ అధిక సంఖ్యలో వచ్చేసి అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులు కా గలరని రేణుకా మాత ఎల్లమ్మ ఆలయ కమిటీ ఆదిలాబాద్ సభ్యులు కోరారు.